REGD. NO. A. 18

విడిప్రతి 0-20 న. పై.

శుక్రవారం 14-9-62

# జమీన్ రైతు

సంస్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 34 ] సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి [ సంచిక 37

పంచాయతీ రాజ్యంగాదు-

## ఎలక్షన్ రాజ్యం!

తన అభిప్రాయాలను నిర్మొగమోటంగా, నిర్భయంగా, నిస్సంకోచంగా, పల్లెటూరి పరిభాషలో వెలువరించడంలో మాజీమంత్రి శ్రీ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి గారికి ఎవ్వరూ సాటిరారేమోననిపిస్తుంది. గతవారంలో హైదరాబాదువద్ద ఒక సభలో పంచాయతీ రాజ్యాన్నిగూర్చి ప్రసంగిస్తూ, అది పంచాయతీ రాజ్యం గాదని, ఎలక్షన్ రాజ్యమని వెలిబుచ్చారు. ఒక సమితిలో ఒక సభ్యునికను 28 వేల రూపాయలకు కొనబడిందట. అక్షరలక్షలుచేసే మాటలివి.

# తుమ్మలపెంటరేవులో దొంగసరకుల దిగుమతి!

## మొదటినౌక వస్తువులు దాటిపోయినవి : రెండవనౌక దిగివున్నది

## లక్షల విలువజేసే బంగారు, గడియారాలు, సుగంధద్రవ్యాలు దిగుమతైనట్లు వదంతి

### కావలినుండి కొత్తపట్నంవరకు కస్టమ్సు అధికారుల పహరా

నెల్లూరుజిల్లా కావలికి అరుమైళ్లదూరంలో సముద్రతీరానవున్న తుమ్మల పెంటరేవుకు సిలోనునుండి దొంగసరకులతో ఈ నెలారంభంలో ఒక నౌక వచ్చిందని, అందులోని బంగారు వగైరా దొంగ సరకులు రెండులారీలలో గుంటూరువైపుకు దాటవేయబడినవని; మరొకనౌకగూడా దొంగసరకులతో 8 తేదివచ్చి ఆ రేవులోనే నిల్చివున్నదని, కస్టమ్సు అధికారులు ఇది పసికట్టి తగిన బందోబస్తు ఏర్పాట్లు చేసినందున, ఆ సరకులు నౌకనుండి దించబడలేదని, అది ఈనాటికి అక్కడే వున్నదని అనధికారయుతంగా వచ్చిన వర్తమానాన్ని బట్టి తెలుస్తున్నది

మొదటినౌక ఈనెల 1, 2 తేదులలో తుమ్మలపెంట రేవుకు చేరిందని; రేవుకు అరుమైళ్ల దూరాన సముద్రంలో నిలిచిందని; అక్కడనుండి అందులోవచ్చిన సరకులు పడవలలో రేవుకుచేర్చబడి, అక్కడనుండి రెండు లారీలలో గుంటూరువైపుకు రవాణా అయినవని తెలుస్తున్నది. ఈ నౌకలో బంగారు, సుగంధద్రవ్యాలు, గడియారాలు, పెనాలు, ట్రాన్సిస్టరు రేడియోలు వగైరాలు వుండినవనిగూడా అంటున్నారు. ఈ సరకులు మొత్తం 160 బస్తాలలో వుండినవని, ఒక్క బంగారువిలువే 50 వేల రూపాయలు వుండవచ్చునని వదంతి. అన్నివేలరూపాయల బంగారును కావలిలో కొనువారుతేనందున యితరచోట్లకురవాణా చేయబడిందనిగూడా వదంతి.

తుమ్మలపెంట పట్టపుకులస్తులైన సోమయ్య దీనికంతా ప్రోత్సాహకుడనిగూడా అంటున్నారు. దొంగసరకులతో వచ్చిన ఈ మొదటినౌకవిషయం, ఆసరకులు దాటిపోయేవరకు కస్టమ్సు అధికారులకు తెలిసినట్లులేదు.

రెండవనౌక 8 తేది తుమ్మలపెంట రేవుకే చేరిందటగాని, అప్పటికే కస్టమ్సు అధికారులు ఈ దొంగరవాణా విషయం

—కొరకు 12 వ పేజీలో

## ఆంధ్రకు క్రొత్తగాని క్రొత్త గవర్నరు శ్రీ నగేష్

( మా హైదరాబాదు విలేఖరి )

ఆంధ్రప్రదేశ్ గవర్నరుగా గత 7 తేదిని ప్రమాణస్వీకారం చేసిన శ్రీ సత్యవంత మల్లన్న శ్రీనగేష్ మన రాష్ట్రానికి గవర్నర్ గిరి క్రొత్తగాని, రాజధాని నగరానికి మాత్రం క్రొత్తగాదు. శ్రీ నగేష్ కుటుంబీకులకు యీ నగరమే. ఆయన తండ్రి యీ ప్రాంతంలో వైద్యవృత్తి నవలంబించేవారు. శ్రీ నగేష్ ముప్పయి సంవత్సరాలక్రితం తన బాల్య, యౌవన జీవితమంతా యిక్కడే గడిపి సైన్యంలో ప్రవేశించారు. సైన్యంలో చేరినతర్వాతగూడ సికింద్రాబాదు (కమిషన్ ఆఫీసరుగా) యిక్కడ భరత మైదానాలలో సైనిక వాతావరణము ప్రదర్శించిన సాయకత్వంకూడా వహించారు. తర్వాత వాలా ప్రాంతాలలో, వివిధహోదాలలో దేశాన్ని గొలచి, గవర్నర్ రూపంలో యిక్కడకు తిరిగివచ్చారు. గవర్నర్ గాక మునుపుకూడా, మూడు నాలుగేళ్ల క్రితం, అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజి ప్రిన్సిపాల్ గా శ్రీ నగేష్ యిక్కడ ఒకటరం వున్నారు.

గవర్నర్ పదవి స్వీకరించినతర్వాత తొలి రోజే యీ ప్రసంగంలో తన చిన్ననాటి మధురస్మృతులు అన్నింటినీ జ్ఞప్తికి తెచ్చుకుంటూ, హైదరాబాదుకు తాను పాత కాపునే అని చెప్పుకొన్నారు. తన తండ్రితో స్నేహితం నెరపినవారు, తనకు బాల్యమిత్రులైనవారు అనేకులు, యిక్కడ తనకు వున్నారంటూ, వారందరిమధ్య సుహృద్భావంగా కాక, ఆడంబర రహితంగా, రాజభవనంలో గవర్నర్ గాదీ అధిష్ఠించి, సామాన్యులకు సైతం అందుబాటులో వుండదలచినట్లు తన సత్సంకల్పాన్ని శ్రీ నగేష్ ప్రకటించారు.

—కొరకు 12 వ పేజీలో

## ఆంధ్రలోని గగ్గోలు వినిపించలేదుగాని, ఉత్తరప్రదేశ్ కలతలు జెర్రులు పారాడునట్లు జేసినవి!

తనది కాకపోతే పరి, కాకి కాకాయైనా లేకదానికి యెవ్వరైనా తయారే. కాని తనదే లేకపలసివచ్చే సరికి, ఆబాధఏమిటో బోధపడుతుంది. అప్పుడుగాని గంగ వెర్రియెక్కదు

ఆంధ్రప్రభుత్వం, ప్రపంచంలో ఏ దేశంలోనూ, యెక్కడా, యెన్నడూ కనివిని ఎరుగనివిధంగా భూమిశిస్తును నాటికి నాడుపొర్లు పెంచివేయటము, కనీసశిస్తురేటు నిర్ణయం చేయుటతో కలతలు బయలుదేరేసరికి, జెర్రులుపారినట్లయి, భూమిశిస్తుపెంపు సమస్యలను సాకల్యంగా పరిశీలించవలసిందిగా ప్రణాళికాసంఘాన్ని ఆదేశించి, పండిట్ నెహ్రూ విదేశాలకు బయలుదేరివెళ్లారు

భూమిశిస్తులను పెంపు, పన్నులను పెంచటం యెంత ప్రమాదకరమో చిత్తూరులో కాంగ్రెస్ చవిచూచింది. అంతకుముందే తెత్తుల్య చిత్తశుద్ధిరహితమైన ప్రవరాలలో చనువు ప్రజలు ఆపదకెంతక్కడ మంత్రిమండలి భావించి, సంశయ హృదయులుగానే వుండిపోగలరు. అందుకు ప్రజలతిప్పవుండబోదుగదా!

చిత్తశుద్ధితో, సత్తుడుగాని, శిస్తుపెంపు బిల్లు ఆమోదించి తెల

—కొరకు 12వ పేజీలో

### ఆంధ్రసవరణలు ప్రణాళికాసంఘ అభిప్రాయాలు తెలుసుకొని చేయడం మంచిది

కొన్నిజిల్లాలలో (లెజిస్లేటివ్ కౌన్సిలలో ఒకసభ్యుడు సాధ్యత్వకంగా అంగీలతో నిరూపించినట్లు) ఏడురెట్లు, ఎనిమిదిరెట్లు శిస్తుపెంచింపు జరిగి, రాష్ట్రం నలుమూలలనుంచి తీవ్రమైన, ఊరూరా, కాంగ్రెసుపార్టీ కార్యకర్తలతోసహా, అన్నిపార్టీలవారు గగ్గోలుపెట్టినా కదలని కేంద్ర ప్రభుత్వం, శ్రీరా నెహ్రూగారు రాష్ట్రములో భూమిశిస్తు పెంపుబిల్లు చేరువపోగా, కాంగ్రెస్ పార్టీలో ప్రత్యక్షంగా తిరుచెంగోడులో పరాజయం అయింది. ఈ ఓటములనుండి ధీరోదాత్తంగా గుణపాఠమును నేర్చుకోకపోగా, నేర్చుకోదలచినగూడా అసలువిషయాన్ని ధైర్యంగా బయటపెట్టుకోలేక, ఏదో ముసుగును చాటుచేసుకొని, ఆత్మవంచన చేసుకొంటూవటం, కాంగ్రెస్ నాయకులకు మామూలైపోయింది. అది ప్రజలలో విశ్వాసాన్ని పెంపొందించేందుకు ఏమాత్రమూ తోడ్పడకపోవచ్చు.

*

స్టాండర్డ్ కాఫీ చికోరి కలసినది

STAR BRAND

కాఫీ 75% COFFEE
చికోరి 25% CHICORY

స్టాండర్డు కాఫీవర్క్సు ట్రంకురోడ్డు, నెల్లూరు.

200 గ్రాములు

*

తగ్గింపు ధర

2-8-62 నుండి 400 గ్రాములు రు. 2-50

స్టాండర్డ్ చికోరి కలిసిన కాఫీపొడి

HOTEL BLEND COFFEE

పాతరేటు 400 గ్రాములు రు. 2-75

క్రొత్తరేటు 400 గ్రాములు రు. 2-50

ఈ క్రొత్తరేటు ప్రకారం ప్రతి 400 గ్రాములకు 25 నయాపైసలు మీకు మిగులుచున్నది.

అనగా:

400 గ్రాములవి 157 ప్యాకెట్లకు 2 గ్యారేజ్ ఫోల్డింగు స్టీలు కుర్చీల ఖరీదు మిగుల్చుకొనవచ్చును.

400 గ్రాములవి 1500 ప్యాకెట్లకు 2 మర్ఫీ రేడియోల (4వాల్వుల) ఖరీదు మిగుల్చుకొనవచ్చును.

యిక కాఫీ విషయమంటారా ఒకతూరిరుచిచూచిన మీకేతెలియును.

ట్రంకురోడ్డు నెల్లూరు

ఇట్లు, స్టాండర్డ్ కాఫీ వర్క్సు.

# మద్యనిషేధం అమలులో సర్వోదయంవారి ప్రయోగం

తెలంగాణాలో మద్యనిషేధం అమలు జరపటానికి ఆర్థిక పరిస్థితి అనుకూలంగా లేకపోయినా, ఒకటి రెండు సమితుల్లో, ప్రయోగాత్మకంగా మద్యనిషేధాన్ని అమలుజరిపి, ఫలితాలను చూడదలచింది మన రాష్ట్రప్రభుత్వం.

తెలంగాణాలోనూ మద్యనిషేధము అమలుజరపాలని, తత్సంబంధ రాష్ట్ర పరిపాలనా ప్రాంతాల్లో పరిస్థితులు మెరుగుపర్చాలని మద్యనిషేధం పరిశీలించి, ఈ పద్ధతిలో అమలు... మద్యనిషేధాన్ని సర్వోదయ కార్యకర్తలు ప్రయోగాత్మకంగా... ప్రభుత్వం పై ... సర్వోదయం పట్ల బయలుపడ్డారని అనుకొనిరా... ఒకటి రెండు సమితుల్లో మద్యనిషేధం ప్రారంభించి, ... సర్వోదయ కార్యకర్తలపరం చేయదలచినట్లు ముఖ్య మంత్రి శ్రీ యం. ఆర్. అప్పారావు గారు ... చెప్పారు.

ఈ వార్త ... తెలంగాణాలో ... సర్వోదయ కార్యకర్తలకు ... ఆశ ... అప్పగించినా, ... ప్రభుత్వ ... ప్రభుత్వ యంత్రాంగం ... మద్యనిషేధ ... సర్వోదయ ప్రభుత్వ ... సర్వోదయ కార్యకర్తలు ... ప్రభుత్వం ... మద్యనిషేధం ... సహకారంతో ... పంచాయతీలు ... గ్రామాల ... చర్చలు ... ప్రభుత్వం ... శ్రీ ... సర్వోదయ కార్యకర్తలకు ... అంటారు.

ఆయన కోరిన ... సర్వోదయ కార్యకర్తల ... ప్రభుత్వంవారి ... పోలీసుశాఖ ... సహకారం ...

ప్రయోగాత్మకంగా, ... సర్వోదయ ... ప్రభుత్వ ... వుండదు.

సర్వోదయంవారు ... సమితిలో ... ప్రభుత్వ ... వ్యవసాయ ... గృహపరిశ్రమలు ... సహకారం ... ప్రభుత్వం ... కావాలని ... అనిపిస్తున్నది.

—మా హైదరాబాదు విలేఖరి.

## కొత్తగవర్నరు

(మెంటటి కేటీకారణ)

మన పరిపాలనా వ్యవస్థను ... సహకారం ... ప్రభుత్వ ... మంత్రి ... హైదరాబాదు ... ప్రభుత్వ ... ఆంధ్ర ప్రభుత్వ ... ఆంధ్రప్రదేశ్ ... ప్రభుత్వ యంత్రాంగం ... "సెక్రటరీ" ... "సురాజ్యం" ... అని అన్నారు.

## ఉత్తరప్రదేశ్ కలతలు

(మెంటటి కేటీకారణ)

కోజాదివార ... ప్రభావ ... ఉత్తరప్రదేశ్ ... భూములపై పన్నులు ... ముఖ్యమంత్రి ... ప్రభుత్వ ... పన్ను ... సంఘం ... కాంగ్రెసు ... ఖరీదు ... వారికి ...

కలిపి, ఆ తర్వాత మళ్లీ చేసినదాన్ని అయ్యవార్లంగారు అనుకరణం సంప్రదించుకోవటం మంచిదిగాదు.

అందువల్ల, భూమి శిస్తు పెంపు కొంతగా తగ్గించవలసిన అవసరం ఉందని గుర్తించిన ముఖ్యమంత్రి తనకు తానుగానైనాసరే, ప్రజాప్రతినిధి సంఘంతో చర్చించి, వారి అభిప్రాయాలుగూడా తెలుసుకొని, నవంబర్లో జరిగే అసెంబ్లీ సమావేశంలో శిస్తుల విషయమై తదనుగుణ్యమైన సవరణలను తేవటం ఉత్తమమార్గం. ఈ విషయంలో 'ప్రతిపక్ష' నాయకుల ప్రోత్సాహం ప్రముఖపాత్ర వహించవలసి వుంటుంది.

—మా. హై. వి.

## దొంగసరకులు

(మెంటటి కేటీకారణ)

తెలుసుకొని మూడు దీవులలో మంది మార్చులంతోవచ్చి కావలి, తుమ్మలపెంట వగైరా ప్రదేశాలన్నింటిని ముట్టడిచేసి, ... ఒక నౌకలోని సరుకులు ... రాజమహేంద్రవరంలో ... ప్రయత్నం జరిగి, ... ఆ ప్రయత్నం ... తుమ్మలపెంటవద్ద సముద్రంలోనే వున్నదని తెలుస్తున్నది. ఈ నౌకలో ... ఒక నౌకలోని సరుకులు ... దొంగ సరుకులు వుండవచ్చునని ... అంటున్నారు. సరుకులు ... విజయవాడ మార్గాన ... కావలిలో ... దొంగరవాణాతో కావలివారి కెవరికైనా సంబంధం వుండేదీలేనిదీ తెలియలేదు.

—మా. వి.

ఒంగోలు డిల్ మున్ కోర్టులో
E. P. No. 254 of 1962.
On the file of D. M. C. Salem O. S No. 758 of 1961.

M/s Y. P. Narayana Chetty, Cloth Merchants by its managing partner Y. N. Ranga Raju Chetty —D H R

Shaik Faridsaheb & Company, Ongole by Partners. 1. Shaik Faridsaheb. 2. Shaik Hussain saheb. 3. Shaik Ameersaheb, Cloth Merchants, Lambadi St. Ongole —J. D. Rs.

ఈ నెంబరున 1, 2, 3 జెడ్డి మెంటు డెటర్సును అరెస్టుచేయించుట ద్వారా డిక్రీసొమ్ము రాబట్టి ఇప్పించవలెనని దరఖాస్తు చేయగా మీకు యీ ప్రకటన ద్వారా నున్నా, పై కోర్టు ద్వారా నున్నా (Substitutive Service) వుత్తర్వు చేయుచూ 19—9—62 తేదికి వాయిదా వేయబడినది. మీకు ఏమైనా ఆక్షేపణలుంటే ఆ రోజు పగలు 11 గంటలకు హాజరై తెల్పుకొనవలెను. లేనిచో మీ పరోక్షమందు పై కోర్టువారు నిర్ణయించగలరని తెలుసుకోవలెను.

—యస్. శ్రీనివాసరావు,
డిక్రీహోల్డరు అడ్వకేటు.

### Nellore Municipality
### Auction of old Tractor with TRAILAR

One two cylender John deer (U. S. A.) Tractor with its Trailar relating to Nellore Municipality will be sold in Public auction on 24-9-62 at .O A. M in Municipal Office. Intending bidders have to deposit a sum of Rs 100/- in the Municipal Treasury on or before 24-9-1962. Other particulars regarding the Tractor can be had form the Municipal Office during working hours.

—S. M. MURTUSA,
Municipal Commissioner,
NELLORE.

గుడివాడ సబ్ కోర్టులో
S. C. No 81 of 1962

నాగిరెడ్డి వెంకట్రామిరెడ్డి —వాది.

(1) రేవం నాగేశ్వరరావు (2) ఆ ... (3) ఆ. శివరరావు 2 and 3 మైనర్లయినందున గార్డియన్ తండ్రి 1. ప్రతివాది (4) ఆ కృష్ణారావు (5) ఆ ... పిల్లవాడు (మైనర్) తండ్రి 4-వ ప్రతివాది —ప్రతివాదులు.

దావాకోర్టు వాయిదా 19—9—62 తేదికి పై ప్రతివాదులను ఆక్షేపణలు వున్న యెడల పై కోర్టుకు హాజరై తెలుపుకోవలయును.

ఉ. కె. సత్యనారాయణమూర్తి.
వాదివకీలు.

## ఆస్తిమీద ప్రకటన

* * *

కావలి కాపురస్తురాలు ... ఆదెమ్మ తెలియజేయునది ఏమనగా:—

నా కుమార్తెయగు లక్ష్మీ ... యమ్మ, ... కొండా వెంకటరంగం అను ఆయన తన భార్యయగు ... లేకుండా చేయవలెనని ... నా కుమార్తె తరఫున ... నా ఆస్తిని ... సర్వ ... అమ్మకం ... యీ ప్రకటన ద్వారా తెలియజేయుచున్నాను.

ఇట్లు,
నెల్లూరు ఆదెమ్మ.





దక్కని అవకాశము!! గొప్ప ప్రైజులు!! మీరు గెలువండి!!

# 13–వ. కె. సి. రాఫిల్ డ్రా: 21-10-62

టిక్కెట్లు కట్టుటకు ముగింపు 25-9-62 తేది వరకు పొడిగించబడినది.

మొదటి ప్రైజు రూ. 1,25,000 • 2-వ ప్రైజు రూ. 40,000
3-వ ప్రైజు రూ. 20,000 • 4-వ ప్రైజు రూ. 10,000

మరియు

రూ. 6,000 మొదలు కనిష్ఠము రూ. 100 ల వరకు 789 ఇతర ప్రైజులుగలవు.

టిక్కెట్టు చందా రూ. 1/- : 18 టిక్కెట్లు రూ. 10-50 న. పై.

ఆథరైజ్డు డిస్ట్రిబ్యూటర్స్ N. V. ఆచారి ప్రొ॥ శ్రీనివాస్ ట్రస్టు, ట్రంకురోడ్డు (టౌన్ హాలు ఎదుట) నెల్లూరు (A.P.)

మలయా లాటరీ తదితర సంస్థల టిక్కెట్లు ప్రత్యేకాలకు మావ్ద్వారా పొందగలరు.

# రవి స్పెషల్ కాఫీపొడి

వెండిలోటా బహుమతి పొందండి

మా 400, 200, 100 గ్రాముల కాఫీ పొడి పొట్లములలో కూపన్లను వుంచుతున్నాము.

400 గ్రాముల కూపన్లు 100 గాని - 200 గ్రాముల కూపన్లు 200 గాని - 100 గ్రాముల కూపన్లు 400 గాని యిచ్చినవారికి పెద్ద వెండిలోటా బహుమతి యివ్వబడును.

ప్రతివారు వాడుటకు అభిలాషపడుతున్న

రవి కాఫీ వర్క్సు,
ట్రంకురోడ్డు :: నెల్లూరు


Edited, Printed and published by N. Sree Ramamurthy at The Zamin Ryot Press, 170, Thipparajuvari Street, Nellore.